

# సూర్య


www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,15 సెప్టెంబర్ 2025

8 పేజీలు


# ఊరిస్తున్న ఊరి రాజకీయం!



- కూటమి పక్షాల్లో సందడి - ఏమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు
- ప్రసన్నం చేసుకోవడానికి ఇప్పటి నుంచే పాట్లు
- ఎక్కువ స్థానాల కోసం జనసేన ఎత్తుగడ?
- వైసీపీ క్యాడర్‌లో కదలికలు

**ఏలూరు,సూర్య ప్రతినిధి:**

స్థానిక ఎన్నికల ముందస్తు ప్రక్రియ దాదాపు ప్రారంభం అయింది. ఇప్పటికే అధికారికంగా కూడా సంప్రదింపులకు నెలవయింది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలో అనుకులూరు ఈ వైపు దృష్టి పెట్టారు. ఏలూరు జిల్లాలో 547 గ్రామ పంచాయతీలు ఉండగా, పశ్చిమ గోదావరిజిల్లాలో 409 ఉన్నాయి. స్థానిక ఎన్నికల నిర్వహణకు ఇంకాగడువు ఉన్నప్ప టికీ పల్లె రాజకీయం మాత్రం ఇప్పుడిప్పుడే వేడెక్కుతుంది. ప్రత్యేకించి కూటమి వర్గంలో కొంచెం పోటీ ఎక్కువుగానే కనిపిస్తుంది. స్థానిక ఎన్నికలు పార్టీ లకు అతీతంగా జరుగుతాయన్న విషయం విదితమే.అయితే ఆయా పార్టీల సానుభూతి పరులేమేజర్, మైనర్ పంచాయతీలో బరిలో దిగేందుకు ఉత్సాహ పడతారు.ఈసారిజరగనున్నఎన్నికల్లో కూటమి లో భాగస్వామ్య పక్షాలయిన టీడీపి, జనసేన, బీజేపీ సానుభూతి పరులు తమకు ఆసక్తి ఉన్న ప్రాంతాల్లో పోటీకి అనుగుణంగా ఇప్పటి నుంచే తమ ఏమ్మెల్యే లను ప్రసన్నం చేసుకునే ప్రయాత్నాలో ఉన్నారు.రిజర్వుడుస్థానాలో కాకుండా మిగిలిన పంచాయితీలపై దృష్టి సారించారు.ఈనేపథ్యంలో ఏమ్మెల్యే, మంత్రులు పర్యటనలలో అందరి దృష్టిలో పడేందుకు అన్ని రకాల ప్రయత్నులు చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేజర్ పంచాయతీలో తమకు అనుకూలంగా కష్టపడిన కొందరికి.. ఇప్పుడు సిట్టింగ్ ఏమ్మెల్యేలు అప్పుడే పంచాయతీ ఎన్నకల్లో మీకే నామద్దతూగా హామీ ఇచ్చేశారు. ఇంకో వైపు కూటమి పక్షాన జన సేన కాస్త ఎక్కువ గ్రామాల నుంచి పోటీ చేసేలా ఇప్పటి నుంచే టీడీపీపై ఒత్తిడి తేవాలని ఆపార్టీ జిల్లా విభాగలు భావిస్తున్నాయి. మరో వైపు ఏమ్మెల్యేలు కూడాతమతోఈ విషయంలో చర్చిందుకు వస్తున్నావారితో...ఇంకా సమయం ఉంది కదా అంటూ దాటాసే పనిలో పడ్డారు.

**వైసీపీ మాటంటీ...?**

ఇప్పటికే గ్రామ సీమాల్లో పెత్తనం చెలయించిన వైసీపీ సానుభూతి పరులు

- తరువాయి 2లో..

## చిన వెంకన్న ఆలయానికి బంగారు కిరీటం బహుకరణ



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ ఉత్సవ మూర్తులకు ఏలూరు వాస్తవ్యులు కూచి కృష్ణమూర్తి శర్మ 1లక్ష 40వేల రూపాయలు విలువ గల ఎరుపు రాయి కూడిన బంగారపు సాదా నగిషి కిరీటంని ఆలయ ఈవో ఎన్‌వి సత్యనారాయణమూర్తికి అప్పగించారు. ఉత్సవ మూర్తులకు కిరీటాన్ని అలంకరించాలని వారు కోరారు. దాతలకు బహుకరణ పత్రాలను స్వామివారి ప్రసాదాలను ఈవో ఎస్‌ఎన్ మూర్తి అందించి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి అభినందనలు తెలిపారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఈ నెల 15 సోమవారం జిల్లా, మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో

- తరువాయి 2లో..

## ఎద్దువాగు వంతెన వద్ద మరబోటు ఏర్పాటు



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** అల్పపీడనం ప్రభావంతో ఎగువున కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి పరిసర ప్రాంతాలతో పాటు ఏలూరు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు కొండల నుండి వస్తున్న వరద ప్రవాహంతో వాగులు,వంకలు పొంగి పొర్లుతున్నాయి. జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశాల మేరకు ఎస్ పి ప్రతాప్ శివ కిషోర్ సూచనలతో మండలంలో గల ఎడవల్లి గ్రామం వద్ద ఆదివారం మరబోటు ఏర్పాటు చేశారు.ఎద్దువాగు వంతెన మునిగి 12గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పోలవరం

- తరువాయి 2లో..

## ఏపీ బీజేపీలో అసలు సిసలైన కార్యకర్తల హవా

- రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు భారీగా విజయం సాధించాలి
- జాతీయ నాయకత్వానికి కానుకగా అందివ్వాలి
- హిందీ,తెలుగులో ప్రసంగించిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ






**విశాఖపట్నం/భీమవరం,మేజర్‌న్యూస్ :** ఏపీ బీజేపీలో అసలు సిసలైన కార్యకర్తల హవా నడుస్తోందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు భారీగా విజయం సాధించి జాతీయ నాయకత్వానికి కానుకగా అందించాలని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజుశ్రీనివాసవర్మకార్యకర్తలకు పిలుపుని చ్చారు. విశాఖపట్నంలో ఆదివారం జరిగిన సారథ్యం యాత్ర ముగింపు

- తరువాయి 2లో..

## మంత్రి పార్థసారధి ఆదేశాలతో విద్యార్థిని కోసం ఎస్.డి.ఆర్.ఎఫ్.బృందాలు గాలింపు

నీరజ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది - మంత్రి పార్థసారధి హామీ





**నూజివీడు,మేజర్‌న్యూస్ :**నూజివీడు మండలం తుక్కులూరు శివారు రామిలేరు వాగులో ప్రార్ధనా మందిరానికి వెళ్ళివస్తూ ప్రమాదవశాత్తు పడిపోయిన విద్యార్థిని బడిపాటి నీరజ ఆచూకి తెలియకపోవడంతో గాలింపు చర్యల కోసం రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథి ఆదేశాలతో పోలీస్ శాఖ, రాష్ట్ర విపత్తు నిర్వహణ

- తరువాయి 2లో..

# ఏపీ బీజేపీలో అసలు సిసలైన కార్యకర్తల హవా

మొదటిపేజి తరువాయి

సభలో బిజెపి జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జెపి నడ్డా,జాతీయ సహ సంఘటన మంత్రి శివ ప్రకాష్ జీ, ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ, రాష్ట్రమంత్రి సత్య కుమార్ యాదవ్, బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలుగు, హిందీ భాషల్లో ఆయన చేసిన ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ముఖ్యంగా విశాఖపట్నం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందని శ్రీనివాస వర్మ తెలిపారు. ?గత తొమ్మిది నెలల కాలంలో ప్రధాని మోడీ రెండుసార్లు విశాఖపట్నం వచ్చారని, ఇది విశాఖపట్నం పట్ల ఆయనకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తోందని అన్నారు. జనవరి 8న దాదాపు రూ. 2 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 3.80 లక్షల మంది యోగా కార్యక్రమం నిర్వహించి గిన్నిస్ రికార్డు సాధించడంలో మోడీ పాత్ర ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. ?అభివృద్ధికి కట్టుబడి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడమే కాకుండా, ఆంధ్రుల సెంటిమెంట్ అయిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు రూ. 11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. నక్కపల్లిలో రూ. 1.30 లక్షల కోట్లతో ప్రారంభం కానున్న ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ (ఎ ఎం.ఎన్.ఎస్) పరిశ్రమకు అవసరమైన అనుమతులను కేంద్రం త్వరగా మంజూరు చేస్తోందని శ్రీనివాస వర్మ వెల్లడించారు.

??బీజేపీలో కార్యకర్తలే వెన్నెముక అని,దేశంలో సరైన నాయకుడు, విధానం ఉన్న పార్టీ బీజేపీ మాత్రమేనని అన్నారు. బీజేపీని మూడోసారి అధికారంలోకి తీసుకురావడంలో బీజేపీ జాతీయ అధ్యక్షులు జె.పి. నడ్డా కృషి అభినందనీయం అని అన్నారు. నడ్డా నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ కార్యకర్తలకు కొత్త ఉత్సాహం వచ్చిందని, సామాన్య కార్యకర్త అయిన తనను ఎంపీగా, కేంద్ర మంత్రిగా చేశారని, అదేవిధంగా కార్యకర్తలైన సత్య కుమార్ ను రాష్ట్ర మంత్రిగా, సోము వీర్రాజును ఎమ్మెల్సీగా, పాకా సత్యనారాయణను రాజ్యసభ సభ్యుడిగా ఉన్నత పదవులు ఇచ్చారని పేర్కొన్నారు. ఏపీలో బీజేపీ కార్యకర్తల హవా నడుస్తోందని, త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్ద ఎత్తున విజయం సాధించి జాతీయ నాయకత్వానికి కానుకగా ఇవ్వాలని శ్రీనివాస వర్మ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## శ్రీ గంగానమ్మ,భూలోకమ్మ అమ్మవార్లను దర్శించుకున్న మేయర్ దంపతులు





**ఏలూరు,మేజర్‌న్యూస్:** నగరంలో పలు ప్రాంతాల్లో జరుగుతున్న శ్రీ గంగానమ్మ అమ్మవారి సంబరాలను పురస్కరించుకొని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ , ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు స్థానిక మార్కెట్ యార్డు వద్ద ఉన్న శ్రీ గంగానమ్మ అమ్మవారి దర్శించుకొని, అనంతరం బావిశెట్టివారి పేట భూలోకమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ గంగానమ్మ మహాలక్ష్మమ్మ భూలోకమ్మ తల్లి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నా మన్నారు.

## జన సైనికుడు కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్ అందించిన మంత్రి దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** మల్లేశ్వరం గ్రామంలో ఇటీవల మరణించిన జనసేన పార్టీ కార్యదర్శి గుత్తుల నాగార్జునకి క్రియశీలక సభ్యత్వం ఇన్సూరెన్స్ 5 లక్షల చెక్కును సెప్టెంబర్ 14వ తేదీ ఆదివారం నిడదవోలు శాసనసభ్యులు, రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ చేతులమీద నాగార్జున కుటుంబ సభ్యులకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరం ఎంపీటీసీ కోటిపల్లి దేవిక రాణి, పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్, ఎక్స్ ఎంపీపీ కోటిపల్లి మురళీకృష్ణ, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు మేడిచర్ల భాస్కర శివ, పాములపర్తి కృష్ణమూర్తి, బొలిశెట్టి శివాజీ, పోతుల మారుతి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కర్నూలు ఉల్లినే వినియోగించేలా చర్యలు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:**కర్నూలు ఉల్లినే వినియోగించేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, రైతులకు లాభదాయకమైన ధరను అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులు ఆదేశించారు.ఆదివారం తాడేపల్లిగూడెం బ్రహ్మానంద రెడ్డి హోల్ సేల్ ఉల్లి మార్కెట్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. కడప, కర్నూలు నుండి వచ్చిన ఉల్లి పాయలను స్వయంగా ఆయన పరిశీలించారు. ఈరోజు జరిగిన ఉల్లి ఆక్షన్ ను స్వయంగా పరిశీలించారు. ఉల్లి ధర తక్కువ పలకడంతో హోల్ సేల్ వ్యాపారస్తులతో జేసీ మాట్లాడారు. కర్నూలు, కడప నుండి వచ్చిన ఉల్లి కొనటం ద్వారా రైతులు ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. మార్కెట్లో కొనుగోలు పెరిగితే రైతులకు కొంత ఊరటం లభిస్తుందని చెప్పారు. ఇక్కడ వచ్చే రేటు కన్నా ఎక్కువ రేటు వచ్చే విధంగా మార్కెట్ యార్డులు, రైతు బజార్లు ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రైతులకు సరైన గిట్టుబాటు ధర లభించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని హోల్ సేల్ వ్యాపారస్తులు రైతుకు కనీసం మద్దతు ధర వచ్చేలా సహకరించాలని సూచించారు.ఈ సందర్భంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, మార్కెట్ యార్డ్ డిప్యూటీ డైరెక్టర్ పాపారావు, జిల్లా మార్కెటింగ్ ఏడి కే సునీల్ కుమార్, తాహసిల్దార్ ఎం సునీల్ కుమార్, హోల్సేల్ వ్యాపారస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరిస్తున్న ఊరి రాజకీయం!

మొదటిపేజి తరువాయి

మరో మారు పోటీకి వీలుగా కొన్ని చోట్ల రంగం సిద్ధం చేసుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నకల్లో ఏలూరు, పశ్చిమ గోదావరి లో ఆపార్టీకి ఒక్క స్థానం దక్కలేదు. అయినా ఈమధ్య వైసీపీ రాజకీయాలల్లో వేగం పెంచింది. స్థానిక క్యాడర్ ఎక్కడా చేజారాకుండా కూటమి పాలన పై విరుచుకు పడుతూ ఇంకో వైపు క్యాడర్ కు దయర్యం నూరి పోస్తూంది.దీని కి తోడు స్థానిక నాయకత్వం వైసీపీ కి చాలా చోట్ల పార్టీ మారకుండా అనుకూలం గానే ఉంది. మాజీ ఏమ్మెల్యే, మాజీ మంత్రులు చుట్టూ పార్టీ అనుకులురు ఇప్పటికే ప్రదక్షిణలు చేస్తున్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

మొదటిపేజి తరువాయి

సమర్పించు కోవచ్చునన్నారు. అదే విధంగా అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో విడాట్ ఇన్ వెబ్సైట్‌నందువారి అర్జీలు నమోదు చేసుకోవచ్చును. అర్జీల నమోదు,నమోదైన అర్జీల గురించి వాటి స్థితికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ కోరారు.

## ఎద్దువాగు వంతెన వద్ద మరబోటు ఏర్పాటు

మొదటిపేజి తరువాయి

డిఎస్పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎద్దు వాగు వంతెన వద్ద మరబోటుఏర్పాటు చేశారు.ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా ఈ మరబోటు ఏర్పాటు చేయటం జరిగినదని డిఎస్పి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో కుకునూరు సిఐ రమేష్ బాబు వెలేరుపాడు ఎస్ ఐపి నవీన్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు.

## మంత్రి పార్థసారధి ఆదేశాలతో విద్యార్థిని కోసం ఎస్.డి.ఆర్.ఎఫ్.బృందాలు గాలింపు

మొదటిపేజి తరువాయి

సిబ్బంది (ఎస్డిఆర్ఎఫ్) గాలింపు చర్యలు చేపట్టారు.జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వితో మాట్లాడి అవసరమైన చర్యలు త్వరతగతిన చెప్పటాలని ఆదేశించారు.చిన్నారి ఆచూకి కోసం అవసరమైన ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించి త్వరలో చిన్నారిని కనుగొని తల్లిదండ్రులకు సాధ్యమైనంత త్వరగా అప్పగించాలని ఆదేశించిన మంత్రి. మంత్రి ఎప్పటికప్పుడు తహశీల్దార్, సబ్ కలెక్టర్, ఇతర ప్రభుత్వయంత్రాంగాన్ని నిరంతరం పర్యవేక్షించ ాలని ఆదేశించారు. చిన్నారి నీరజ తల్లిదండ్రులు సర్వేస్వరరావు దంపతులు కూలి పనులు చేస్తూ ఇద్దరు ఆడ బిడ్డలను చదివిస్తున్నారు. నీరజకు ఒక అక్క డిగ్రీ చదువుకుంటుండగా, నీరజ బి ఫార్మసీ, చదువుతుంది.మంత్రి కార్యాలయ సిబ్బంది అధికారులు గాలింపు చర్యలు చేస్తున్నారు.

## వైభవంగా శ్రీ గంగా నమ్మ అమ్మవారి సంబరాలు



**ఏలూరు, మేజర్ న్యూస్ :** స్థానిక 40 డివిజన్ ఫ్రెండ్స్ యూనిటీ సెంటర్ శ్రీ రామాలయం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ గంగానమ్మ అమ్మవారి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి.రామాలయం సెక్రెటరీ శ్రీ మద్రపు జగదీశ్వరరావు-నాగలక్ష్మి దంపతుల ఇంటి వద్ద నుండి సంబరం బయలుదేరింది. గణపాటి శ్రీ ధనుష్ నంబూద్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అనంతరం రామాలయం వద్దనుండి 108 బిందెలు నీళ్ళతో మహిళలు ఊరేగింపుగా బయలుదేరి తంగెళ్లముడి వంతెన వద్ద ఉన్న శ్రీ గంగానమ్మ- మహాలక్ష్మమ్మ-పోతురాజు బాబు వార్లకు స్వయంగా స్నానం చేయించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం రామాలయం ప్రాంతంలో పోతురాజు బాబు ప్రతి ఇంటికి తిరుగుతూ గ్రామసంచారం చేసారు.

# ఘనంగా విష్ణు కాలేజీలో 3వ గ్రాడ్యుయేషన్ డే






భీమవరం,మేజర్‌న్యూస్:విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్) తృతీయ గ్రాడ్యుయేషన్ డే ఆది వారం కళాశాల దక్షిణ క్యాంపస్‌లోని విష్ణు కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ పాల్గొని 2025 బ్యాచ్‌కు చెందిన 1,091 మంది బి.టెక్, ఎం.టెక్ విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్లు అందజేశారు. అకాడమిక్ టాపర్లకు పతకాలు కూడా ప్రదానం చేశారు. డి.వి. రాజు మెమోరియల్ అవార్డును ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన సుదర్శనం వి.ఎస్.ఎస్.శేష వీరభానుచందు అందుకోగా, ఓవరాల్ బ్యాచ్ టాపర్ అవార్డును కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన వల్లూరి వినూత్న సాధించింది. ఈ సందర్భంగా రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ, విష్ణు కళాశాల పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నతస్థానాలను చేరుకోవడం గర్వకారణమని అన్నారు. కొంతమంది విద్యార్థులు ఎంట్రెప్రెన్యూర్లుగా ఎదగడం సంతోషకరమని చెప్పారు. విద్యార్థుల వృత్తి అవకాశాల కోసం వర్క్‌షాప్‌లు, సెమినార్లు నిర్వహిస్తున్నామని, ఈ బ్యాచ్ విద్యార్థులు 80 శాతం పైగా ప్లేస్‌మెంట్లు సాధించారని వెల్లడించారు.కళాశాల ప్రిన్సిపాల్ మంగం వేణు విద్యార్థులను కళాశాల గౌరవాన్ని కాపాడుతూ, దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.విద్యార్థులు వృత్తి శిఖరాన్ని చేరుకునే వరకు అదే ఉత్సాహం కొనసాగించాలని అన్నారు.వైస్ ప్రిన్సిపాల్ ఎం. శ్రీలక్ష్మి మాట్లాడుతూ, ఇంజనీరింగ్ డిగ్రీ కృషి, శ్రమ, క్రమశిక్షణకు ప్రతీక అని, నాలుగేళ్లలో పొందిన జ్ఞానం భవిష్యత్తు విజయాలకు దోహదం చేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# 16న ఏలూరులో జాబ్ మేళా

ఏలూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఉపాధి కార్యాలయం, నేషనల్ కేరీర్ సర్వీస్ (యన్ సియస్), సెట్వెల్ ఏలూరు సంయుక్తంగా జాబ్ మేళా ను ఈనెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు, జిల్లా కలెక్టరేట్ కాంపౌండులోని సెట్వెల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వి.వరలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో రాయల్ ఎన్ఫీల్డ్, టాటా ఎలక్ట్రానిక్స్, యన్ యస్ ఇన్స్ట్రుమెంట్స్ , కాల్గేటు పామలివ్, భారతి ఆక్సా లైపు ఇన్సురెన్స్, తదితర అనేక ప్రముఖ కంపెనీ ప్రతినిధులు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నాయని తెలిపారు. రాయల్ ఎన్ఫీల్డ్ కంపెనీ చెన్నైలో ఆపరేటరు (యన్ఏపియస్) పోస్టులకు డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ అర్హత కలిగిన అభ్యర్థులను నియమించుకోనుందని వయసు 18-23 మధ్య, జీతం రూ 16,500 - 19,500 గా ఉంటుందన్నారు. టాటా ఎలక్ట్రానిక్స్ (మహిళలకే) హొసూర్‌లో ఆపరేటరు, అసెంబ్లీ లైను ఉద్యోగాలకు డిగ్రీ, ఇంటర్ మీడియట్ అర్హత ఉన్న మహిళలను తీసుకోనుందని జీతం రూ 18,092, ఉచిత భోజనం, వసతి, రవాణా సదుపాయాలు కల్పించ బడతాయని, వయసు 18-26 మధ్య ఉండాలని తెలిపారు. ఎన్ ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ శ్రీ సిటీలో ఆపరేటర్ పోస్టులకు డిగ్రీ/డిప్లొమా/ఐటీఐ అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. జీతం రూ 14,000-16,500, వయస్సు 18-26 మధ్య ఉండాలని తెలిపారు. కోల్గేట్ పామ్లో లైన్ సంస్థ శ్రీ సిటీలో ఆపరేటర్ ఉద్యోగాలకు 2 సంవత్సరాలు ఐటీఐ అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తుంది.

వయసు 18-25 మధ్య ఉండాలని జీతం రూ 14,500 ఇస్తారని తెలిపారు.జీవిత భీమా ఏలూరులో డెవలప్‌మెంటు ఆఫీసర్స్ పోస్టులకు డిగ్రీ (ఏదైనా డిసిప్లిన్) అర్హత కలిగిన అభ్యర్థులను నియమించు కోనుందని, జీతం రూ 15 వేల నుండి రూ 30వేలు ం (ఇన్సెంటివ్స్‌తో) ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఫార్మల్ డ్రెస్ కోడ్‌లో హాజరుకావాలని, అవసర మైన డాక్యుమెంట్స్ మరియు రెజ్యూమ్ తీసుకురావాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కోసం bit.ly/ncsregisterలో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.మరిన్ని వివరాలు bit.ly/ncs-eluru-wg, employment.ap.gov.in వెబ్‌సైట్‌లో లభ్యమవుతాయని తెలిపారు. యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలని కోరారు.

# రోగులు ఫుల్.. ఒక్కరే వైద్యులు

## ఓపి సీటు కోసం గంటల నిరీక్షణ ..

## గర్భిణీలు, వృద్ధుల తీవ్ర ఇబ్బందులు...



బుట్టాయిగూడెం : మేజర్ న్యూస్: ఆసుపత్రికి వెళ్లే రోగులకు అవస్థలు తప్పడం లేదు. ప్రతిరోజు ఉదయం ఓపికి ఎక్కువ మంది రోగులు వస్తుం టారు వారికి అందుబాటులో వైద్యులు లేకపోవడంతో ప్రైవేటు ఆసుప త్రులను ఆశ్రయించవలసి వస్తుంది. శుక్రవారం ఆసుపత్రి సూపరెంట్ ఒక్కరే విధులు నిర్వహించడంతో వార్డులోని ఇన్ పేషెంట్లను ఓపికి వచ్చిన రోగులను ఒక్కరే చూడటంతో రోగులు గర్భిణీలు వృద్ధులు గంటల తరబడి పడి గాపులు కాస్తూ కూర్చున్నారు. దీనికి తోడు ఓపి సీట్లు కంప్యూటర్లో నమోదు చేయడంతో క్యూలో గంటల తరబడి నిలబడ వలసి వస్తుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యలో కొంతసేపు కంప్యూటర్ పనిచేయకపోవడంతో సుమారు 9 గంటలకు వచ్చిన రోగులు 11 గంటల వరకు నిలబడే వలసి వచ్చిందని వాపో తున్నారు. కంప్యూటర్లో నమోదు చేసిన పుస్తకంలో కూడా రాయడం ఏమిటని ముందే పుస్తకంలో రాసుకొని తరువాత కంప్యూటర్ లో నమోదు చేసుకోవచ్చు కదా అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రోగుల రద్దీ పెరగడం వైద్యులు సెలవు పెట్టడంతో నాన అవస్థలు పడ్డామని రోగులు చెబుతున్నారు. ఇటీవల వర్షాలు కురవడంతో సీజనల్ వ్యాధులు మలేరియా టైఫాయిడ్ వంటి జ్వరాలు సంభవించడంతో రోగుల రద్దీ రోజు రోజుకి పెరుగుతుంది. ఒక్కొక్కసారి ఉదయం 12 గంటల వరకే కొంతమంది వైద్యులు ఓపి చూసి భోజనం పేరుతో వెళ్ళిపోతున్నారని సాయంత్రం నాలుగు గంటలకు వస్తున్నారని పలువురు ఆరోపించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఇబ్బందులు ఎదురవుతు న్నాయనే ఉద్దేశంతో ఆర్‌ఎంపీలను ప్రైవేటు వైద్యులను ఆశ్రయించవ లసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉదయం వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## నిత్య అన్నదాన ట్రస్ట్‌కు రూ.1 లక్ష విరాళం



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: శ్రీ ఒకుళ మాత నిత్యాన్నదాన ట్రస్ట్ కు తణుకు మండలం వెంకట్రాయ పాలెంకు చెందిన పాతూరి వెంకట సత్య విశ్వనాథ్ కుమార్ 1లక్ష విరాళాన్ని ఆలయ సిబ్బందికి అందించారు.దాతకు దేవాలయ డిఈఓ భద్రయ్య విరాళ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

## గుంతల రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: ద్వారక తిరుమల మండలం సూర్యచంద్రరావు పేట కనకాపురం చెరువు వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి రోడ్డుపై ఉన్న గోతులను గుర్తించక పోవడంతో గోతిలో పడి ద్విచక్ర వాహనం అదుపుతప్పి అతనురోడ్డుపై పడ్డాడు.ఈఘటనలో అతను తీవ్ర గాయాల పాలయ్యాడు. అతడిని కృష్ణా జిల్లాకు చెందిన తుమ్మల సురేష్‌గా గుర్తించారు.108 వాహనంలో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పూర్తి వివరాల కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## మైనర్ బాలిక పై అత్యాచారం : కేసు నమోదు

ఏలూరు, మేజర్ న్యూస్ : ఏలూరు నగరంలోని వన్ టౌన్ పరిధిలో పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను అదే ప్రాంతానికి చెందిన యువకుడు మాయమాటలు చెప్పి కొంతకాలంగా ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక తరచూ అనారోగ్యానికి గురి అవుతూ ఉండడంతో తల్లి బాలికను నిలదీసింది. జరిగిన విషయాన్ని బాలిక చెప్పింది. దీంతో తల్లి వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేశారు.

## ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

### మావుళ్ళమ్మ జాతరను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం, మేజర్‌న్యూస్ : ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, దైవ చింతన మంచిదని, దీని ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం రెస్ట్ హౌస్ రోడ్డులోని రామాలయం వద్ద జాలర్ల సొసైటీ, జాలర్ల సంఘం, గంగాదేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎన్నో ఏళ్ళుగా జాలర్ల సంఘం అమ్మవారి జాతర మహోత్సవాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. ముందుగా పొట్టేళ్లలతో గరగలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారి జాతరను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు జాతర మహోత్సవాన్ని తిలకించారు. కార్యక్రమంలో జాలర్ల సొసైటీ,జాలర్ల సంఘం, గంగాదేవి ఆలయ కమిటి సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దళితులు రాజ్యాధికార దిశగా ఎదగాలి -రాజ్యాంగాన్ని కాపాడాలి : అలగా రవికుమార్





ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు లేడీస్ క్లబ్‌లో ఆదివారం మాల మహాసేన జాతీయ అధ్యక్షులు ఆలగా రవికుమార్ అధ్యక్షతన జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. దళిత సమాజ అభ్యున్నతకై పాటుపడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆలగా రవికుమార్ నాయకత్వాన్ని పోరాట పటిమను, నీతి నిజాయితీ గల నాయకుడని, ఆయన నాయకత్వ లక్షణాలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాల మహాసేన నూతన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వాసే జయపాల్‌ని నియమించారు. జాతీయ ముఖ్య సలహాదారుగా తోట రాజు, ఎడ్యుకేషన్ సెక్టార్ అధ్యక్షులుగా వాసే రత్నం, ఏలూరు జిల్లా అధ్యక్షులుగా నిట్టా శ్రీను,జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా నల్లమిల్లి నాని, జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులుగా మేరుగు అభిషేక్ కుమార్, గన్నవరం అధ్యక్షులుగా నత్త జయరాజ్ ఇంకా వివిధ నియోజకవర్గ మండల స్థాయి గ్రామస్థాయి అధ్యక్షులను నియమించడం జరిగింది. కొత్తగా ఎన్నుకొన్న నాయకులను ఉద్దేశించి జాతీయ అధ్యక్షులు అలగా రవికుమార్ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, నిస్వార్థంగా దళిత జాతి కోసం పోరాడాలని, రాజకీయ పార్టీలకు అతీతంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొమ్మిన అగస్టిన్ , జాతీయ కార్యదర్శి పళ్లెం ఏడుకొండలు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరిపల్లి పెద్దిరాజు , రాష్ట్ర కోఆర్డినేటర్ పాతపాటి ఫణితో పాటు ఇతర రాష్ట్ర కార్యదర్శులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# వరదలలో మృతి చెందిన మహిళ కుటుంబ సభ్యులకు పరామర్శ

**అండగా ఉంటానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హామీ**





జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్: ఉభయ తెలుగు రాష్ట్రాలలో శనివారం కురిసిన భారీ వర్షాలకు వాగులుప్పొంగి ఇద్దరు మహిళలు వరదలో కొట్టుకుపోయి మృతి చెందిన విషయం తెలుసుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజుతో కలిసి ఆదివారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ఓదార్చారు.

ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని సహాయ సహకారాలను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు మృతి చెందిన ఓ మహిళ చెన్నమ్మ మృతదేహం లభ్యం కావడంతో మృతదేహాన్ని అశ్వరావుపేట ఆస్పత్రికి తరలించారు. మరో మహిళ వరలక్ష్మి మృతదేహం కోసం పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వరరావు, అశ్వరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి నాగరాజు రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు క్రాంతి కుమార్ నవీన్ కుమార్ తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పెద్దవాగు కాలువ వెంబడి డ్రోన్ సహాయంతో వెతికిన మృతదేహం లభ్యం కాలేదు. అయితే సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. వీరితోపాటు జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పైదా వెంకటేశ్వరరావు గ్రామస్తులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ పోడూరు మండల నూతన అధ్యక్షులుగా రుద్రరాజు రమేష్ రాజు



పోడూరు,మేజర్‌న్యూస్ : పోడూరు మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా పోడూరు గ్రామానికి చెందిన రుద్రరాజు రమేష్ రాజు నియమిస్తున్నట్లు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రకటించారు. పోడూరు మండలం కొమ్ముచిక్కాలలోని తన కార్యాలయంలో జరిగిన పోడూరు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పదవి కోసం ఐదుగురు నాయకులు పోటీ పడినప్పటికీ ఇందుకోసం ప్రత్యేకంగా నిర్మించిన తొమ్మిది మంది సమన్వయ కమిటీ సభ్యుల ఏకాభిప్రాయం మేరకు రమేష్ రాజును అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ఆయన చెప్పారు. అలాగే మండల కమిటీ ప్రధాన కార్యదర్శిగా వద్దిపర్రు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు శీలం శ్రీనివాసులు ఎంపిక చేసినట్లు ఆయన ప్రకటించారు. ఈ కమిటీతోపాటు తెలుగుదేశం పార్టీకి అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పూర్తి కమిటీలను ఆయన ప్రకటించారు.

# సిపిఎం నేత కొండేటి రాఘవులు గుండె పోటుతో మృతి





పెనుగొండ,మేజర్‌న్యూస్ : సిపిఎం నాయకులు, ప్రజా నాట్యమండలి డప్పు కళాకారుడు చిన్నమల్లం గ్రామానికి చెందిన కొండేటి రాఘవులు (60). ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. ఈయనకు భార్య వీరమ్మ, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు కలరు, ఈయన కుమారుడు గతంలో అనారోగ్యంతో మృతి చెందారు. రాఘవులు సిపిఎం సభ్యులుగా,2005 సంవత్సరం నుంచి ప్రజా నాట్య మండలి డప్పు కళాకారుడుగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఈయన ప్రస్తుతం పెనుమంచిలి శాఖ సభ్యులుగా కొనసాగు తున్నారు. రాఘవులు అకాల మృతి పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సూర్నేడి వెంకటేశ్వరరావు , సిపిఎం మండల కార్యదర్శి పరువు మోహన్ రావు, మండల కమిటీ సభ్యులు తలుపూరి బుల్లబ్బాయి, సిర్రా నరసింహమూర్తి, సిఐటియు మండల కన్వీనర్ బండి రంగారావు, నాయకులు సిర్రా విఘ్నేశ్వరుడు, మానుకొండ వీర్రాజు, వర్దనపు శ్రీరాములు, కొండేటి సత్యనారాయణ, గెద్దాడ వెంకట్రావు, ఖండవల్లి బాబురావు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు ఎస్ కే వల్లి తదితరులు ఆయన భౌతికకాయంపై సిపిఎం జండా కప్పి పూలమాలతో ఘనంగా జోహర్లు అర్పించారు. రాఘవులు అకాలం మృతి పార్టీకి ప్రజానాట్యమండలికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. రాఘవులు మృతి పట్ల జిల్లా కార్యదర్శి జెవిన్వి గోపాలన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ , తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## వట్లూరులో కిరాణా షాపు యజమానిపై కత్తితో దాడి : బంగారం అపహరణ



ఏలూరు, మేజర్ న్యూస్ : గుర్తు తెలియని అగంతకుడు వృద్ధురాలిపై కత్తితో దాడి చేసి ఆమె వద్ద ఉన్న బంగారు నగలను అపహరించుకు పోయాడు. ఈఘటన ఏలూరు త్రీ టౌన్ పరిధిలోని వట్లూరులో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. బాధితురాలు సింగం శెట్టి నాగేశ్వరమ్మ స్థానికంగా కిరాణా దుకాణం నిర్వహిస్తూ ఉంటుంది. కూల్ డ్రింక్ కావాలని వచ్చిన అగంతకుడు ఆమెపై విచక్షణ రహితంగా కత్తితో దాడి చేసి అనంతరం బంగారాన్ని అపహరించకు పోయాడు. ఆమె ప్రస్తుతం ఆసుపత్రి లో చికిత్స పొందుతుంది.పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# కోతకు గురవుతున్న లోతు వాగు

**రహదారి పనులు చేపట్టాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ**



వేలేరుపాడు, మేజర్ న్యూస్ : భారీ వర్షాల కారణంగా లోతు వాగు ఉద్రిక్తంగా ప్రవహిస్తుండటంతో లోతు వాగు రహదారి,లో లెవల్ వంతెన మరమ్మత్తు కు నోచుకుందని దీంతో అకస్మాత్తుగా వంతెన కూలిపోయే ప్రమాదం ఉండటంతో అధికారులు ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య సూచించారు.ఆదివారం లోతు వాగు పరిసర ప్రాంతాలను పరిశించి మాట్లాడుతూ లోతు వాగు వంతెన కూలిపోయే పరిస్థితి వలన సుమారు 60 గ్రామాలకు రాకపోకలు నిలిచి పోతాయని,మండల కేంద్రానికి వెళ్ళే ఈ రహదారి వంతెన అతి ముఖ్యమైందన్నారు.వాగు ఉధృతి వలన రహదారి కోతకు గురవుతోందని అధికారులు ఈ సమస్యపై స్పందించాలన్నారు.అలాగే గోదావరి ,పెదవాగు ఉధృతి వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అతివృష్టి కారణంగా పంటలు దెబ్బతినే పరిస్థితి నెలకొనడంతో కూలీలకు పనులు లేకుండా పోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాడిస రాము, సర్పంచ్ పిట్టా ప్రసాద్,ఎర్ర మధు,వేంకటేశ్వర రావు,వీరయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెంలో జాయింట్ కలెక్టర్ సుడిగాలి పర్యటన



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ఆదివారం తాడేపల్లిగూడెంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా బ్రహ్మానంద రెడ్డి మార్కెట్లో ఉల్లిపాయల మార్కెట్‌ను సందర్శించారు. కర్నూలు ఉల్లిపాయలకు లభిస్తున్న రేట్లు పరిశీలించారు. రైతులు, ట్రేడర్స్ తో మాట్లాడారు. గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ధాన్యం కొనుగోళ్లపై రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులతో ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం కడియద్ద గ్రామంలో సార్వా వరికోతలను పరిశీలించారు. అక్కడ రైతులతో మాట్లాడారు. అనంతరం అదే గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. తేమ యంత్రాన్ని పరిశీలించారు. జేసీ రాహుల్ కుమార్ రెడ్డి వెంట తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, ఏవో వి. నారాయణరావు తదితరులు ఉన్నారు.

# జనసేనలో చేరిన 100 మంది కార్యకర్తలు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** జనసేన పార్టీలో తాడేపల్లిగూడెం మండలం జగ్గన్నపేటకు చెందిన 100 మంది చేరారు. ఆదివారం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. జనసేన పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే జనసేన పార్టీ కండువాలను వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్గంపేట గ్రామంలో ఉన్న 25 కుటుంబాల వారు పార్టీ సేవలను గుర్తించి చేయాలన్నారు. గత ఐదు సంవత్సరాలలో వారు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలో చేరారని చెప్పారు. ఎన్నికల్లో గెలిచిన నాటి నుంచి పార్టీలకతీతంగా కుల, మతాలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఏ పార్టీలకు చెందిన వారేనా తన వద్దకు ఏదైనా అవసరమై వస్తే తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రంలో అమలు చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వ నిధులను పప్పు బెల్లాలుగా పంచిపెట్టారని విమర్శించారు.

అంతేకాకుండా జగన్ ప్రభుత్వ సొమ్మును దోచుకున్నారని విమర్శించారు. రానున్న కాలంలో కలిసికట్టుగా పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి కార్యకర్త నాయకులు కృషి చేయాలని కోరారు. సర్పంచ్ ములగాల సూర్యారావు, మండల పార్టీ అధ్యక్షులు అడపా ప్రసాద్, జనసేన నాయకులు యంత్రపాటి రాజు, యువ, పత్సా బ్రహ్మయ్య, దుట్టా యువరాజ్, అద్దాల మురళీ, ముఖేష్, గట్టిం నాని మాట్లాడారు.

## ఎంపీ,ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాష్ట్ర దళిత నేత 'దాసరి'జన్మదిన వేడుకలు





ఏలూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,ఏపీ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు జన్మదిన వేడుకలు ఆదివారం ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ అంచెలంచెలుగా రాష్ట్రస్థాయిలో ఎదిగి కీలక బాధ్యతలో ఉన్న దాసరి ఆంజనేయులు మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. టీడీపీ అభి వృద్ధికి ఇంకా కష్టపడి పనిచేయాలని, మన పనితనమే మన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,ఈడా చైర్మన్ పెద్దిపోయిన శివప్రసాద్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, సీనియర్ నాయకులు బెల్లంకొండ కిషోర్ కంప్యూటర్ ప్రసాద్, రెడ్డి నాగరాజు తదితర ముఖ్య నేతలు,ఎస్సీ నాయకులు లంకపల్లి మాణిక్యాలరావు, శుభ మల్లిక్ ప్రకాష్,పెద్దాడ రమణ, వివిధ దళిత సంఘాల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని 28వ వార్డులో మున్సిపాలిటీకి చెందిన తుంగపాటి చెరువుగట్టు స్థలాన్ని డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వవిప్ బొమ్మిడి నాయకర్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరంమాట్లాడుతూ, స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, పర్యావరణహితంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణ శుభ్రతకు ఇది తోడ్పడేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కూడా నాయకర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ అంజయ్య నియోజకవర్గ జనసేన, టిడిపి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప.గో.జిల్లా కోర్టు అఫీషియల్ రిసీవర్‌గా ఇందిరా ప్రియదర్శిని



ఏలూరు,మేజర్‌న్యూస్ : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా (ఓఆర్) అఫీషియల్ రిసీవర్ గా ప్రముఖ చిత్ర కళాకారుడు మజ్జి కాంతారావు కుమార్తె ఏలూరుకు చెందిన న్యాయవాది మజ్జి ఇందిరా ప్రియదర్శిని శేఖర్ నియమితులయ్యారు. రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులతో ఏలూరు కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి ఆదేశానుసారం ఏవో బాధ్యతలను ఆమెకు అప్పగించారు. బాధ్యతలు పొందిన అనంతరం ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ నా బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. జిల్లా జడ్జికి,శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ( చంటి)కి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అఫీషియల్ రిసీవర్ గా నియామకం పొందిన ఇందిరా ప్రియదర్శిని శేఖర్ ను బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కళాకారులు, కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.

## భట్లమాగుటూరు వద్ద పోలంలోకి దూసుకెళ్లిన కారు బోల్తా ముగ్గురు యువకులు స్వల్ప గాయాలు



**పెనుమంత్ర,మేజర్ న్యూస్** : భట్లమగుటూరు లో అతి వేగంగా నడుపుతున్న కారు అదుపు తప్పి పంటపొలాలోకి దూసుకుని వెళ్ళిన సంఘటన చోటుచేస్తుకొంది. ఆదివారం నాడు ఏపీ 39 జేఎస్3375 నెంబర్ గల వాహనం నెల్లూరు నుండి భీమవరం మీదుగా తూర్పు గోదావరి జిల్లాకి వెళ్ళే మార్గంమధ్యలో జరిగిన ప్రమాదంజరిగింది. ప్రమాదం జరిగినసమయంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందిచేరుకున్నారు. పంట పొలాలలో ఉన్న కారు ను రోడ్డు పైకి క్రేన్ సహాయం తో బయటకు తీసి పూర్తి వివరాలు సేకరించారు.

## దసరా ఉత్సవాలకు రాట పాతిన గొర్రెల శ్రీధర్



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: దసరా ఉత్సవాలు పురస్కరించుకొని 14 వ వార్డులో రాట పాతిన రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్. స్థానిక 14వ వార్డులోని నవార్ పేటలో విజయదశమి పురస్కరించుకొని ఉత్సవాల పురస్కారాలకు ఏర్పాటు తొలి ముహూర్తానికి రాటపాతి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వార్డులు అనే ప్రజలు మహిళలు యువకులు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనాధ మహిళ అంత్యక్రియలకు డా.అంబుల మనోజ్, వైష్ణవి వితరణ



**ముదినేపల్లి మేజర్ న్యూస్ :** ముదినేపల్లి మండలంలోని పేరూరు గ్రామానికి చెందిన 50 సంవత్సరాల వయసు గల వీర్ల ఝాన్సీ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆదివారం అకాల మృతి చెందింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే అమరావతి అంబాసిడర్ అంబుల వైష్ణవి తండ్రి డాక్టర్ మనోజ్ ద్వారా ఝాన్సీ అంత్యక్రియల నిమిత్తం 5వేల రూపాయలు పంపింది. డాక్టర్ మనోజ్ పేరూరు గ్రామం వెళ్లి మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి 5 వేల రూపాయలు అందజేశారు. కాగా మృతి చెందిన ఝాన్సీకి పిల్లలు లేకపోవడం, 15 సంవత్సరాల క్రితం భర్త మరణించడం, ఆమె కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మృత్యువాత పడడంతో డాక్టర్ మనోజ్ చలించి పోయారు. ఆమె ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# పాలకవర్గ సభ్యులు భక్తులకు మెరుగైన సేవలను అందించాలి





**భీమేశ్వర స్వామి దేవస్థాన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం**

**భీమవరం, మేజర్ న్యూస్** :దేవాలయ నూతన పాలకవర్గ సభ్యులు భక్తులకు మెరుగైన సేవలను అందించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం శ్రీభీమేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకవర్గ సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ గా గనిరెడ్డి త్రినాథ్, సభ్యులుగా పీకార్తీక్, సిహెచ్ నాగలక్ష్మి,ఎన్‌లో గంగాధర్ రావు, ఏ హైమవతి, ఎం శ్రీనివాసరావు, ఎం రఘుబాబు, బి లక్ష్మి, కె వీర వెంకట రామశాస్త్రి లచే ఆలయ ఈవో తోట శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ పదవులను బాధ్యతలను మరింత పెంచుతాయని, భీమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. దసరా, శివరాత్రి, కార్తీక్ మాసాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ పురాతన దేవాలయమైన భీమేశ్వర స్వామి దేవస్థాన పాలకవర్గ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# యర్రంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడిగా చంద్రశేఖర్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం




**అతిథులుగా హాజరైన ఎంపీ పుట్టా మహేష్ ,ఎమ్మెల్యే సొంగ రోషన్**

**చింతలపూడి, మేజర్ న్యూస్ :** యర్రంపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడిగా నియమించబడ్డ తాళ్లూరి చంద్రశేఖర్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం ప్రగడవరం గ్రామంలో శనివారం సాయంత్రం జరిగింది. ?ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కష్టపడే వారికి పదవులు తప్పకుండా దక్కుతాయనేదానికి ఈ సహకార పరపతి సంఘాల అధ్యక్షుల ఎంపికే నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వంలో పొగాకు, పామాయిల్, కోకో రైతులకు మంచి మద్దతు ధర లభిస్తోందని, రైతుల సమస్యల పరిష్కారం కోసం, కేంద్ర నిధుల కోసం తాను కూడా ఢిల్లీ లో నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. సి ఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు, అభివృద్ధి పనులలో కూడా దూసుకు వెళుతోందని అన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలిచి వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. కొందరు నాయకులు కావాలనే కుట్రపూరితంగా విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, కానీ చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ తాను కలిసికట్టుగా ముందుకు వెళుతున్నామని ఎంపీ స్పష్టం చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం నుంచి ఈ ప్రాంతానికి నీరు ఇచ్చే విధంగా తాను ప్రయత్నిస్తానని ఎంపీ స్థానిక నాయకులకు హామీ ఇచ్చారు. అలాగే స్థానిక నాయకుల కోరిక మేరకు ప్రగడవరం ప్రాంతానికి కమ్యూనిటీ హాల్, కొత్త సిమెంట్ రోడ్లు మంజూరుచేస్తున్నట్లు ఎంపీ సభా వేదికగా ప్రకటించారు. తాగునీటి ఇబ్బందులున్నచోట ప్రతిపాదనలు తయారు చేసి ఇస్తే నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వందలాది పిఎసిఎస్‌లు నష్టాల పాలయ్యాయి, వేలాది కోట్లు దుర్వినియోగమయ్యాయి. సొసైటీలను దోచుకుతిన్నారంటూ ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేరుతో రుణాలు తీసుకుని ఎగ్గొట్టారని, కొత్తగా ఎంపికైన అధ్యక్షులు వాటిని వసూలు చేయటంపై దృష్టిపెట్టాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ ఈ సహకార పరపతి సంఘాలను లాభాల బాట పట్టించే విధంగా పనిచేయాలని కోరుకుంటున్నానని చెప్పారు.పామాయిల్ ధర ఈరోజు 19 వేలకు పెరిగిందంటే ప్రధాన కారణం మన ఎంపీ.పొగాకు, కోకో రైతుల కోసం ఎంపీ పోరాడి రైతులకు ఎంతో మేలు జరిగేట్లు చేశారని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి,ఇతర నేతలు ఎంపీని అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీ,ఎమ్మెల్యే రోషన్ కుమార్, యర్రంపల్లి పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు ముత్తారెడ్డి, జనసేన, కూటమి నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు తమ గ్రామానికి వచ్చిన ఎంపీ కి గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ప్రధాన రహదారి నుంచి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేసిన పిఏసిఎస్ భవన ప్రాంగణం వరకూ 3 కిలోమీటర్ల మేర జరిగిన భారీ ర్యాలీలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రొబేషనరీ డిఎస్పీలు ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి

**ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రొబేషనరీ డీఎస్పీల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐజీ జీవీజీ అశోక్ కుమార్ ప్రొబేషనరీ డీఎస్పీల ఉద్యోగ నిర్వహణ, క్షేత్రస్థాయి పనితీరుపై ఒక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రేంజ్ ఐజీ ప్రతి ప్రొబేషనరీ డీఎస్పీతో ఇప్పటి వరకు లా అండ్ ఆర్డర్ విభాగంలో వారు నిర్వర్తించిన విధుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. వారి క్షేత్రస్థాయి అనుభవాలను ఆలకించి, తగిన సూచనలు, సలహాలుఆదేశాలు జారీ చేశారు.ప్రొబేషనరీ డీఎస్పీలు ఈ సూచనలను పాటిస్తూ, సమర్థవంతమైన అధికారులుగా ఎదిగి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఐజీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పాల్గొన్నారు.

# పత్తి దిగుమతులపై సుంకం రద్దు రైతులకు మరణ శాసనం

**– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ఆందోళన**



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాన్ని రద్దు చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం జంగారెడ్డిగూడెంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్తిపై దిగుమతి సుంకం ఎత్తివేస్తూ కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. పత్తిపై దిగుమతి సుంకం తొలగించడం దేశవ్యాప్తంగా పత్తి రైతులకు మరణ శాసనంతో సమానమని అన్నారు.దీంతో దేశీయ మార్కెట్లో పత్తి ధర తప్పక పడిపోతుందన్నారు. ఫలితంగా రైతులు మరింత కష్టాలు, అప్పుల పాలవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. మాటల్లో దేశభక్తి గురించి గొప్పగా చెప్పే మోడీ ప్రభుత్వం చేతల్లో పత్తి రైతులకు ద్రోహం చేస్తున్నదని విమర్శించారు. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం పత్తికి ఎప్పుడూ మద్దతు ధర సి2౦50శాతం ప్రకారం రైతులకు ఇవ్వలేదన్నారు.ఈ సంవత్సరానికి కేంద్రం పత్తి మద్దతు ధర క్వింటాల్ కు రూ.7710గా ప్రకటించిందన్నారు. సి2౦50శాతం ఫార్ములా ప్రకారం రూ.10075 మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. పత్తికి మద్దతు ధర అమలు చేసి రైతాంగాన్ని ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ఏకేంద్ర సబ్సిడీ కుదింపులో భాగంగానే యూరియా కొరత–**

కేంద్ర ప్రభుత్వం యూరియా పై సబ్సిడీ తగ్గించుకునేందుకు చేస్తున్న కుట్రలో భాగంగానే యూరియా దిగుమతి చేసుకోకుండా కొరత సృష్టిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం యూరియా పై సబ్సిడీని కుదించి వేసిందన్నారు. రాష్ట్రానికి సరిపడా యూరియా అందించని కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేసి యూరియా వచ్చేలా చూడాలన్నారు. సొసైటీలు, ఎరువుల షాపులు ముందు రైతులు క్యూలు కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం వర్షాలు పడి ఎరువులు చల్లుకోవాల్సిన సమయంలో యూరియా కొరత సృష్టించడం తగదన్నారు. ఇప్పటికైనా రైతులకు అవసరమైన యూరియా ను అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గుంతగుంతకి గుర్తొస్తున్నారు...

## వాహనాలు నిత్యం మరమ్మత్తు లే...

### పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు..




బుట్టాయిగూడెం: మేజర్ న్యూస్ : రోడ్డుమీద ఎన్ని గుంతలున్న మాకు అనవసరం.. పోలీసులకు చలానాలు కట్టాల్సిందే.. కొత్త వస్తువులు కొనుగోలుకు జీఎస్టీ చెల్లించాల్సిందే ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తున్నారు కానీ ప్రజలకు ఉపయోగపడే రోడ్లు వేయడం లేదంటూ వాహనదారులు అధికారులు ప్రజాప్రతినిధులపై మండిపడుతున్నారు. జీఎస్టీల పేరుతో పన్నులు తీసుకున్నప్పుడు రోడ్లు ఎందుకు వెయ్యడం లేదంటు ప్రజలు వాపోతున్నారు. గుంతలతో రోడ్లు ఇల ఉండటం వల్ల ఒళ్ళు నొప్పులతో లెగలేకపోతున్నామంటూ ప్రయాణికులు విమర్శిస్తున్నారు. బుట్టాయిగూడెం నుండి జంగారెడ్డిగూడెం వెళ్లే ప్రధాన రహదారి గోతులుగా కాకుండా లోయగా ఉండడంతో వాహనాలు నిత్యం మరమ్మతులకు గురవుతున్నాయి. ఆటోలు ద్విచక్ర వాహనాలు నిత్యం మరమ్మతులకు గురి కావడంతో బళ్ళు షెడ్లకు క్యూ కడుతున్నాయి. టైర్లకు ప్యాచ్చిలు, ద్విచక్ర వాహనాలకు సిగ్నల్ లైట్లు విరిగిపోతున్నాయంటు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్లకు బంపర్లు పోయి షెడ్డు కి వెళుతుంటే మనిషి బాడీలు ఎక్సరే లకు పోతున్నాయని కార్ల యజమానులు గగ్గోలు పెడుతున్నారు. వర్షానికి గోతుల్లో నీరు నిల్వ ఉండడంతో ప్రయాణికుల పాట్లు వర్ణనాతీతం. మిగిలిన సమయాల్లో భారీ వాహనాలు వెనక వెళితే ముక్కులోకి గొంతులోకి కళ్లల్లోకి దుమ్ము ధూళి వెళ్లి రోగాల బారిన పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన్నితే లెగని వాళ్లు గోకితే లెగుస్తారా అని సామెత చెప్పినట్టుగా మన అధికారుల పనితీరు ఉందంటూ నెటిజన్లు విమర్శిస్తున్నారు. అత్యవసర సమయంలో 108 వాహనం వెళ్లేటప్పుడు ఇదే దారిలో అనేకసార్లు మరమ్మత్తులకు గ్గురైనట్లు ప్రజలు చెప్పుకుంటున్నారు. ఒకనొక సందర్భంలో గర్భిణీ స్త్రీ వాహనంలోనే డెలివరీ అయినట్లు వాహన దారులు గుర్తు చేస్తున్నారు.ఈ రోడ్డుకి ఇటీవలే కాంట్రాక్టర్ మెటల్ పోసినప్పటికీ మొన్న కురిసిన వర్షాలకి మొత్తం కొట్టుకుపోయి గోతులు మిగిలాయి. రోడ్డు ఉంది అని చెప్పడానికి ఆనవాళ్లుగా గొంతులు ఒకటే కనపడుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. గుంత గుంతకి నాయకులు గుర్తొస్తున్నారని వాహనదారులు విమర్శిస్తున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఈ రోడ్డుపై నిత్యం ప్రయాణిస్తే ప్రజల పడే బాధలు ఏమిటో అర్థమవుతుందంటూ చెపుతున్నారు.నాయకులను తలుచుకోవడం కోసమే రోడ్డు వేయడం లేదా ఏమిటి అంటూ గుసగుసలాడుతున్నారు. ఈ వార్త చూసి అధికారులు కదులుతారో లేక అలవాటైపోయిందని అలాగే ఉంటారో చూడాలి మరి.

### చెన్నై కస్టమ్స్ అధికారులపై

### వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్‌లో కేసు

**భీమవరం, మేజర్‌న్యూస్ :** చెన్నై కస్టమ్స్ సంస్థ తమపై అన్యాయమైన విధానాలు, వివక్షాయుత ధరలు వసూలు చేస్తోందని వినియోగదారులు చేసిన ఆరోపణల నేపథ్యంలో, ఈ అంశం ఇప్పుడు వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ ఏలూరుకు చేరింది.

వినియోగదారుల తరఫున న్యాయవాది డాక్టర్ గంట కిరణ్ బాబు ఈ కేసును దాఖలు చేశారు.వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్, ఏలూరులో ఈ కేసు సంఖ్య 98/2025 కింద నమోదు చేయబడింది. అన్యాయమైన వాణిజ్య పద్ధతులు, సేవలో లోపం, సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ప్రకారం సమాధానం ఇవ్వకపోవడం వంటి కారణాలపై ఈ ఫిర్యాదు దాఖలైంది.?ఈ కేసులో ప్రతివాదులుగా కస్టమ్స్ సహాయ కమిషనర్ (ఎయిర్‌పోర్ట్ – అడ్మిన్), అన్నా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, చెన్నై కస్టమ్స్ కమిషనరేట్. జాయింట్ కమిషనర్, సీపీఐఓ, చీఫ్ కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ కార్యాలయం, చెన్నై. ?సీపీఐఓ (ఆర్టిఐ చట్టం, 2005 ప్రకారం), చెన్నై కస్టమ్స్-I కమిషనరేట్.కస్టమ్స్ సుంకం విధించిన అధికారి (2022–2023 సంవత్సరానికి చెందినవారు).

ఈ కేసులో ప్రతివాదులకు కోర్టు సమన్లు జారీ చేసి అందజేసినట్లు న్యాయవాది డాక్టర్ గంట కిరణ్ బాబు తెలిపారు. వినియోగదారులకు న్యాయం జరిగే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు. ఈ కేసుపై కమిషన్ తదుపరి విచారణ చేపట్టనుంది.